## కొమ్మిపాడులో పొలం పిలుస్తోంది కార్యక్రమం



**సైదాపురం, జనవరి 21, ప్రభాతవార్త :** మండల పరిధిలోని కొమ్మిపాడు గ్రామంలోని రైతు సేవ కేంద్రం పరిధిలో మండల వ్యవసాయశాఖాధికారిణి హైమావతి ఆధ్వర్యంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా రైతులతో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు వేసిన నిమ్మ, మామిడి, వరి పైర్లను వ్యవసాయ శాఖాధికారిణి హైమావతి, హార్టికల్చర్ మండల అధికారి ఆనంద్ పరిశీలించారు. అనంతరం ప్రకృతి సేద్యంలో నిమ్మ, మామిడి వాటిలో పాటించాల్సిన వ్యవసాయ పద్ధతులపై రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ అసిస్టెంట్ మదన్, రైతులు పాల్గొన్నారు.

## రూ.3.88 కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణాలు



**ఉదయగిరి, జనవరి 21, ప్రభాతవార్త :** ఉదయగిరి పంచాయతీ రాజ్ సబ్ డివిజన్ పరిధిలో రూ.3.88 కోట్లతో వివిధ మండలాలలో 43 సీసీ రోడ్ల నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు డీఈఈ మణి కుమార్ తెలిపారు. ఉదయగిరి రూ.29 లక్షలు సీతారాంపురం రూ.32 లక్షలు వికేపాడు రూ.37 లక్షలు, దుత్తలూరు రూ.37లక్షలు, వింజమూరు రూ.38లక్షలు, కొండాపురం రూ.45లక్షలు, కలిగిరి ఒక కోటి, జలదంకి రూ.70 లక్షలు చొప్పున నిధులు మంజూరయ్యాయన్నారు. పనులను త్వరితగతిన ప్రారంభిస్తామన్నారు.

## ఏఎస్‌వన్ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ విజేతలకు బహుమతులు ప్రధానం



**చేజర్ల జనవరి 21 ప్రభాతవార్త :** సంక్రాంతి పురస్కరించుకొని చేజర్ల మండలంలోని తూర్పు కంభంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో గత వారం రోజుల నుండి జరిగిన క్రికెట్ టోర్నమెంట్లో మంగళవారం ఫైనల్లో గెలిచిన విజేతలకు నగదు ట్రోఫి అందజేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీనాయకులు మాజీ ఎంపిపి అన్నలూరు శ్రీనివాసులునాయుడు,కొమ్మి రమేష్ నాయుడు ముఖ్య అతిధిగా హాజరై విజేతలకు వారి చేతుల మీదుగా నగదు ట్రోఫి అందజేశారు. ఫైనల్లో తూర్పు కంభం పాడు జట్టుపై చేజర్ల జట్టు విజయం సాధించింది. విజేతలకు మొదటి బహుమతిగా ఫైనల్ విజేతలకు అన్నలూరు శ్రీనివాసులునాయుడు 30 వేలు వారి సొంత నగదు అందజేశారు. అలాగే రన్నర్ అప్ జట్టుకు 15 వేలు సొంత నగదును కొమ్మి రమేష్ నాయుడు అందజేశారు. అనంతరం శ్రీనివాసులునాయుడు రమేష్‌నాయుడు మాట్లాడుతు గ్రామ స్థాయిలో క్రీడలు నిర్వహిస్తే క్రీడాకారులను వెలికి తీయవచ్చునని అన్నారు. క్రీడలతో మానసిక ఉల్లాసం చేకూరుతుందన్నారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని క్రీడాకారులకు క్రమ శిక్షణ క్రీడా స్పూర్తి ఉండాలని తెలిపారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకుడు నెలకొండ శ్రీనివాసులునాయుడు నిర్వాహకులు మారెళ్ళ శివ పెండెం విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కల పెంపకంపై ప్రత్యేక పర్యవేక్షణ



**ఉదయగిరి, జనవరి 21, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉదయగిరిలో మంగళ వారం నర్సరీ పరిశీలన జిల్లా వ్యాప్త ంగా అటవీ సంపద సంరక్షణతో పాటు మొక్కల పెంపకంపైనే ప్రత్యేక దృష్టి సారించినట్లు జిల్లా అటవీ శాఖ అధికారి కదిరి మహబూబ్ భాషా తెలిపారు. ఈ సందర్భంగా మంగళ వారం ఆయన పట్టణంలోని దుర్గం సెంటర్ నర్సరీ కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. నర్సరీలో జరుగుతున్న మొక్కల పెంపకం తీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ ఉదయగిరి రేంజ్ పరిధిలో నర్సరీలో మొక్కలు ఎదుగుదల బాగుందన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విజయ దీపిక మెటీరియల్ అందజేత



**ఉదయగిరి, జనవరి 21, ప్రభాతవార్త :** ఉదయగిరి మండల పరిధిలోని పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అందించిన విజయ దీపిక మెటీరియల్‌ను ఆయా పాఠశాలలకు పంపిణీ చేసినట్లు ఎంఈఓ -2 తోట శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ మండలంలోని ఏడు ఉన్నత పాఠశాలలో తెలుగు, ఇంగ్లీష్ మీడియంలో చదువుతున్న 207 మంది విద్యార్థులకు అందజేసినట్లు తెలిపారు. అలాగే పాఠశాలకు మరుగుదొడ్ల శుభ్రపరిచేందుకు శానిటైజర్లు రసాయనాలు మండలంలోని పాఠశాలలకు అందజేశామన్నారు.

## ఆల్లూరు మండలంలో హౌసింగ్ పీడీ పర్యటన

**అల్లూరు,జనవరి 21,ప్రభాతవార్త:** అల్లూరు మండలంలోని బీరంగుంట పంచాయతీలో లో నెల్లూరు హౌసింగ్ పిడి టి వేణుగోపాల్ అల్లూరు ఎంపీడీవో రజనీకాంత్ తో కలిసి మాట్లాడుతూ వివిధ స్టేజిలో ఉన్న ఇళ్లకు త్వరిత గతిన బిల్లులు వచ్చే విధంగా చూడాలని ఆదేశించారు అదేవిధంగా సింగపేట ఎస్టీ కాలనీలో గతంలో నిర్మించిన 44 ఇళ్లను పరిశీలించి స్థానిక నాయకులతో చర్చించి అనంతరం నిర్మాణం పూర్తయిన ఇళ్లకు బిల్లులు త్వరగా వచ్చే విధంగా చూడాలని హౌసింగ్ ఏఈ వెంకటేశ్వర్లుకు తెలిపారు మండలంలో 2.0 సర్వేను త్వరితగతిన పూర్తి చేసి తాసిల్దార్ ఇచ్చిన ఎల్ పి సి లకు అన్ని పత్రాలు తీసుకొని నమోదు చేయాలని హౌసింగ్ ఏఈ ఇంజనీరింగ్ అసిస్టెం ట్లను ఆదేశించారు

## మొక్కజొన్న పంటలను పరిశీలించిన శాస్త్రవేత్త

**ఉదయగిరి, జనవరి 21, ప్రభాతవార్త :** ఉదయగిరి మండల పరిధిలోని గండిపాలెంలో రైతులు వేసిన మొక్కజొన్న పంటలను నెల్లూరుకు చెందిన కీటక శాస్త్రవేత్త సురేఖ దేవి పరిశీలించారు. మంగళవారం ఈ సందర్భంగా పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మొక్కజొన్న పంటలను పరిశీలించి కత్తెర పురుగును గుర్తించి సకాలంలో అదుపు చేసేందుకు నివారణ చర్యలు చేపట్టాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ఆంజనేయ నాయక్ పొదలకూరుకు చెందిన లక్ష్మీదేవి, వీఏఏ గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ప్రత్యేక ఆదార్ క్యాంపు ఏర్పాటు

**సీతారామపురం జనవరి 21 ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యాప్తంగా 6 సంవత్సరాల వయస్సు గల చిన్నారులకు ఆధార్ నమోదు చేసేందుకు ప్రత్యేక ఆదార్ క్యాంపును నిర్వహిస్తున్నట్లు గ్రామ వార్డు సచివాలయ శాఖ పేర్కొంది. ఈ క్యాంపును ఈనెల 21 నుండి 24 వ తేది వరకు,మరియు 27 నుండి 30 వ తేది వరకు ఆధార్ నమోదు చేయనున్నట్లు తెలిపారు. తప్పనిసరిగా చిన్నారులకు ఆధార్ నమోదు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అన్ని జిల్లాల కలెక్టర్లకు ఆశాక డైరక్టర్ శివ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. అయితే సీతారామపురం మండలంలోని ఏ ఆధార్ సెంటర్ పనిచేయడం లేదని అందుకు చిన్నారులు ఉదయగిరి వెళ్ళ వలసి వస్తుందని వారు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పై అధికారులు తగుచర్యలు తీసుకోవాలని పిల్లల తల్లిదండ్రులు కోరారు.

## మడపల్లిలో పశువైద్యశిబిరం



**చేజర్ల జనవరి 21 ప్రభాతవార్త :** చేజర్ల మండల లోని మడపల్లి గ్రామంలో మంగళవారం ఉచిత పశువైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పశువైద్యాధికారి రాజేష్ ఆద్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. పశువులకు దూడలకు నట్టల నివారణ అందజేశారు. అలాగే పశువులకు గర్భకోశ వ్యాధులకు చికిత్స అందజేశారు. పశువైద్యశిబిరం పై పశువుల యజమానులకు అవగాహన కల్పిం చారు. ఈకార్యక్రమంలో పశువైద్యసహాయకులు శ్రీకాంత్ గోపాల్ మిత్ర సభ్యులు రైతులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేసిన సీడీపీఓ శారద



**ఉదయగిరి, జనవరి 21, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉదయగిరి ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని పలు అంగన్‌వాడీ కేంద్రాలను మంగళ వారం ఉదయగిరి సీడీపీఓ శారద ఆకస్మి కంగా తనిఖీ చేశారు. కేంద్రంలోని చిన్నారుల ఎత్తు బరువులను తనిఖీ చేశారు. అనంతరం గర్భవతులు బాలింతలకు అందాల్సిన పోషక పదార్థాల పంపిణీపై ఆరా తీశారు. పలు రికార్డులను తనిఖీ చేశారు. పట్టణంలోని బీసీ, ఎస్టీ కాలనీ అంగన్ వాడీ కేంద్రాల నిర్వహణ రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

## చంద్రబాబు కృషితోనే విశాఖ ఉక్కుకు ఆర్థిక భరోసా



**వింజమూరు, జనవరి21,ప్రభాతవార్త:** ఆంధ్రరాష్ట్ర మణిహారమైన విశాఖ ఉక్కు కర్మాగారానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషితో కేంద్ర ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పించిందని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పేర్కొన్నారు. వేలాది మంది తెలుగువారు కలిసి పోరాటాలు, త్యాగాలు చేసి సాధించుకున్న విశాఖ స్టీల్ ప్లాంట్‌ను పునరజ్జీవం కల్పించేందుకు ఎన్‌డిఎ ప్రభుత్వం అన్ని విధాల సహాయ సహకారాలు అందించిందన్నారు. గత ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పలు దపాలు ఢిల్లీకి వెళ్ళి తనపై ఉన్న కేసులనుండి విముక్తి కల్పించండి కావాలంటే తమ రాష్ట్రాన్ని తాకట్టు పెడతాననేవాడని , నేడు అందుకు భిన్నంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హస్తినకు వెళ్ళిన ప్రతి సారి విశాఖ ఉక్కు కర్మాగారానికి నిధులు మంజూరు చేయాలని , కార్మికులకు న్యాయం చేయాలని కోరేవాడని , కే ంద్ర ప్రభుత్వం చంద్రబాబు అభ్యర్థనను పరిగణలోకి తీసుకొని ఆర్థిక సంక్షోభంలోకూరుకుపోయిన విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కాపాడేందుకు 11,440కోట్లు రూపాయల ఆర్థిక ప్యాకేజీని కేంద్ర ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ ఆమోద ముద్ర వేసిందన్నారు. విశాఖ ఉకు ్కను ప్రవేటుపరం చేయాలి , ఉక్కు ఆస్తులను అమ్ముకోవాలని జగన్‌రెడ్డి ప్రయత్నిస్తే విశాఖ ఉక్కును ఏవిధంగా పరిరక్షించాలని అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. ఏటా 7.3మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తికి సామర్థ్యం ఉన్న విశాఖ ఉక్కు ప్లాంట్ గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా అప్పుల్లో కూరుకుపోయిందని ఎన్‌డిఎ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉత్తరాంధ్ర అభివృది ్ధతోపాటు విశాఖ ఉక్కు పరిశ్రమపై ప్రత్యేక దృష్టిసారించిందన్నారు. స్టీల్ ప్లాంట్ సంక్షోభంనుండి గట్టెక్కాలంటే 18వేల కోట్లు అవసరమని విశాఖ పర్యటనకు వచ్చిన కేంద్ర ఉక్కుశాఖామంత్రి కుమారస్వామికి టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావ్, ఎంపి భరత్ వినిపించగా ఎమర్జెన్సీ అడ్వాన్స్ ఫండ్ కింద జిఎస్‌టి చెల్లింపుకు 500కోట్లు, ముడిసరుకుకు బ్యాంకుల అప్పుల చెల్లింపుకు 1150కోట్లు మొత్తం 1650కోట్లు రెండు విడతల్లో కేంద్రం ఆర్థికసహాయం అందించిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి ఫలితంగానే 11,440కోట్లు కేంద్రం ప్రకటించడం అభినందనీయమన్నారు. 1994లో నష్టాల పేరుతో ఇఐఎఫ్ఆర్ ప్రమాదం ఏర్పడితే దాన్ని అధిగమించేందుకు కాంగ్రెస్‌ప్రభుత్వం పెట్టుబడి పునర్వ్యవస్థీకరణ జరపకుండా ప్లాంట్‌ను అమ్మేందుకు ప్రయత్నించిందన్నారు. అందుకు టిడిపి ఎంపి యర్రం నాయుడు నేతృత్వంలో టిడిపిఎంపిల పోరాటంతో కాంగ్రెస్ ప్రభుత్వం వెనక్కి తగ్గిందన్నారు. 1998లో నాటిప్రధాని వాజ్‌పేయితో మాట్లాడి 1650కోట్లు తీసుకువచ్చి విశాఖ ఉక్కును పరిరక్షించారన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన రుణాన్ని ఈక్విటీగా మార్చాలని రుణంపై వడ్డీని మాఫీ చేసి బిఐఎఫ్ఆర్ తప్పించాలని టిడిపి ఎంపిలు కోరడంతో నాటి ఉక్కు శాఖామంత్రి నవీన్‌పట్నాయక్ 1333కోట్లు రుణాన్ని ఈక్విటీగా మార్చడంతోపాటు విశాఖ స్టీల్ ప్లాంట్ సమగ్ర అభివృద్ధికోసం కన్సల్టెంట్‌ను ఏర్పాటు చేశారన్నారు. ఉక్కు కర్మాగారానికి రికార్డ్ స్థాయిలో లాభాలు వచ్చేలా టిడిపిప్రభుత్వం కృషి చేసిందని 2002లో అప్పటి కేంద్ర ప్రభుత్వం ఈవిషయాన్ని స్పష్టంగా పేర్కొన్నారన్నారు. నష్టాల్లో ఉన్నప్పుడు కాపాడింది, నేడు తీవ్ర ఆర్థిక సంక్షోభం నుంచి గట్టెక్కించింది చంద్రబాబు నాయుడేనన్నారు. తప్పుడు మాటలతో వైసిపి ఎంత దుష్ప్రచారం చేసినా వారి మాటలను వినే పరిస్థితిలో రాష్ట్ర ప్రజలు లేరన్నారు.

## రోడ్డు భద్రతపై పోలీసుల అవగాహన ర్యాలీ



**ఉదయగిరి, జనవరి 21, ప్రభాతవార్త :** జాతీయ రహదారి భద్రతా మాసో త్సవాల సందర్భంగా ఎస్పీ ఆదేశాల మేరకు ఉదయగిరి ఎస్సై 2 ఆలా శ్రీనివాసులు ఆధ్వర్యంలో మంగళవారం రోడ్డు భద్రతపై అవగాహన ర్యాలీ పంచాయతీ నుండి బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ అనంతరం మానవహారం నిర్వహించా రు. నిబంధనలపై అవగాహన వల్ల ప్రమాదాలు ఎలా తప్పించుకోవాలి అన్న అంశంపై వివరిస్తూ ర్యాలీ కొనసాగించారు. ఉదయగిరిలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల దగ్గర నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ అవగాహన కల్పిస్తూ ఉదయగిరి పంచాయతీ బస్టాండ్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా ఎస్సై-2 అలా శ్రీనివాసులు మాట్లాడుతూ ద్విచక్రవాహనదారులు ఖచ్చితంగా హెల్మెట్ ధరించి రోడ్డుపై వెళ్లాలని అలాగే ఇన్సూరెన్స్ లైసెన్సులు కలిగి ఉండాలని సూచించారు. ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడపరాదని ట్రాఫిక్ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని ప్రమాదం జరిగితే జీవితాలే కోల్పోవాల్సి వస్తుందని కుటుంబాలు అనాధలుగా మారిపోతాయని గ్రహించాలని ఆయన సూచించారు. సెల్‌ఫోన్లు మాట్లాడుతూ డ్రైవింట్ చేయరాదన్నారు. ఈ ర్యాలీలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెడ్ మాస్టర్ బాల కేశవులు, విద్యార్థులతో పాటు స్థానికులు కూడా అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## షాపు లైసెన్సుదారులకు డిమాండ్ నోటీసులు



**ఆత్మకూరు, జనవరి21,ప్రభాతవార్త:** ఆత్మకూరు మున్సిపాల్టీ పరిధిలో ట్రేడ్ లైసెన్సులు పొందిన వారికి వారు కట్టాల్సిన నగదును చెల్లించమంటూ మున్సిపల్ అధికారులు డిమాండ్ నోటీసులు అందజేశారు. ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని ఆర్టీసి డిపో నుండి సత్రం సెంటర్‌వరకు సుమారు 400మంది ట్రేడ్ లైసెన్సు పొంది ఉన్నారని నగదు చెల్లింపుకొరకు వారికి నోటీసులు అందించామని శానిటేషన్ ఇన్స్‌పెక్టర్ కె.దుర్గాప్రసాద్ తెలిపారు. డిమాండ్ నోటీస్‌లో ఉన్న నగదును త్వరగా చెల్లించమని తద్వారా ఆత్మకూరు పట్టణ అభివృద్ధికి సహకరించాలని షాపుల యజమానులకు సూచించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది లాలు, శీనులు పాల్గొన్నారు.

## కావలికి చేరిన ప్రజానాట్యమండలి ప్రచారజాత



**కావలి, జనవరి21 ప్రభాతవార్త :** కావలికి చేరిన ప్రజానాట్యమండలి ప్రచారజాతకు కావలి పట్టణ సిపిఎం కమిటి మంగళవారం ఘనస్వాగతం పలికింది. కావలి ఉదయగిరి బ్రిడ్జిసెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో డివైఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి రమణ మాట్లాడారు. ఈ ప్రచారజాత సిపిఎ రాష్ట్ర మహాసభకు జయప్రదం చేయాలని కోరుతుందన్నారు. ఈ నెల 20వ తేదీన నెల్లూరు నగరం ముత్తుకూరు సెంటర్‌లో జాతను ప్రారంభించడం జరిగిందన్నారు. అనేక మండలాల పరిధిలో ప్రచారం చేస్తూ ఈ రోజు కావలికి చేరిందన్నారు. జిల్లాలోనే అన్ని మండలాల పరిధిలో ప్రచారం అనంతరం నెల్లూరుకు చేరుకుంటుందన్నారు. ఫిబ్రవరి 1, 2, 3వ తేదీల్లో నెల్లూరులో జరుగుతున్న రాష్ట్ర 27వ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య, సిపిఎం పట్టణ కమిటి సభ్యులు వై.కృష్ణమోహన్, జి. మధుసూ ధన్‌రావు, నాయకులు ఎస్‌కె.మస్తాన్, టి.మాల్యాద్రిలు మాట్లాడారు. ఫిబ్రవరి 3వతేది జరిగే బహిరం గసభకు ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. ప్రజానాట్యమండలి కళాకారులు వేణు, మోహన్, గోపి, శంకరయ్య, ప్రశాంత్, శ్రీకాంత్, రమణయ్య, బాష, శివయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అశ్వినిపురంలో ఉచిత పశువైద్య శిబిరం



**ఆత్మకూరు,జనవరి21,ప్రభాతవార్త:** మండలంలోని అశ్వనీపురంలో మంగళవారం ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈకార్యక్రమానికి జిల్లా పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ రమేష్ నాయక్ హాజరయ్యారు. రైతులకు ఉచిత వైద్యశిబిరాల గురించి అవగాహన కల్పించారు. శిబిరంలో పశువులకు నట్టల నివారణా మందును అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వం చేపడుతున్న గోకులాలు, ప్రశుగ్రాస ఉత్పత్తి , పెయ్యిదూడల ఉత్పత్తి తదితర కార్యక్రమాల గురించి ఆయన వివరించారు. వాటన్నింటిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో కోవూరు డిఎల్‌డిఓ ఇఓ డాక్టర్ శ్రీనివాసరావ్, ఆత్మకూరు ఎడిఎ డాక్టర్ జయచంద్రుడు, ఎడి డాక్టర్ రసూల్, డాక్టర్ కృష్ణ యాదవ్, స్థానిక పశుసంవర్ధ శాఖ సహాయకులు ఎ.శివ , రైతులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత



**కోవూరు జనవరి 21 ప్రభాతవార్త :** పారిశుధ్య నిర్వహణపై దృష్టి సారించాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు అధికారులను ఆదేశించారు. స్థానిక నాయకులను సమన్వయం చేసుకొని గ్రామాలను పరిశుభ్రంగా వుంచేదుకు వుంచేందుకు కృషి చేయాలన్నారు. కోవూరు నియోజకవర్గంలోని అధికారులను ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు ఆదేశించారు. డ్రైనేజి కాలువలలో చెత్త వేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. నిర్దేశిత ప్రదేశాలలో మాత్రమే చెత్త వేసి పారిశుధ్య కార్మికులతో సహకరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వీధుల్లో చెత్తా చెదారాలు పేరకు పోకుండా ఎప్పటికప్పుడు పారిశుధ్య చర్యలు చేపట్టాలన్నారు. పారిశుధ్య నిర్లక్ష్యం కారణంగా ప్రబలే అంటు వ్యాధుల గురించి ప్రజలకు వివరించాలని అధికారులకు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి సూచించారు. నిరంతర ఫాగింగ్ ద్వారా దోమల వ్యాప్తిని నియంత్రించాలని కోరారు. ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారి చొరవతో అప్రమత్తమైన పంచాయతి అధికారులు కోవూరు గ్రామంలో పారిశుధ్య చర్యలు చేపట్టారు.

## కృష్ణాపట్నంలో పశువైద్య శిభిరం



**ముత్తుకూరు, జనవరి 21, ప్రభాతవార్త :** మండలంలోని కృష్ణాప ట్నం పంచాయి తీలో మంగళవారం పశువైద్య శిభిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అసిస్టె ంట్ డైరెక్టర్ నిర్మల మాట్లాడుతూ పెద్ద పశువులకు, లేగ దూడలకు, పెద్ద పశువులకు సూటి పరీక్షలు చేసి ఎదకు రాని పశువులకు పరీక్షలు చేసి మందులు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ శిభిరంలో పాడి రైతులకు అవగాహన కల్పించామని తెలిపారు. 51 లేగ దూడలకు పరీక్షలు, 65 పెద్ద పశువులకు నట్టల నివారణ, 27 పశువులకు సూటి పరీక్షలు, 23 పశువులకు జెబ్బులకు పరీక్షలు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి కారంశెట్టి శివరాం ప్రసాద్ శర్మ, డాక్టర్ గోవర్ధన్, డాక్టర్ శివతేజ రెడ్డి, డాక్టర్ రాజ్యలక్ష్మి, పశువైద్య సహాయకులు, గోపాల మిత్ర మురళి పాల్గొన్నారు.

## సమాన పనికి సమాన వేతనం ఇప్పించండి

## ఎమ్మెల్యే సోమిరెడ్డికి వినతి



**ముత్తుకూరు, జనవరి 21, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ పిషరీస్ యూనివర్శిటీ అనుసంధానంలో ఉన్న ముత్తుకూరు మత్స్య కళాశాలలో నెల్లూరు జిల్లాలోని 58 మంది కాంట్రాక్ట్ విధానం లో పనిచేస్తున్నామని అందులో 15 మంది ఏపిసిఓఎస్, 43 మంది చాలి చాలని జీతాలతో కాంట్రాక్ట్ విధానంలో పనిచేస్తున్నామని సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు సమాన పనికి సమాన వేతనం కల్పించాలని అలాగే గత ప్రభుత్వంలో సిఎఫ్ఎంఎస్ ద్వారా జీతం తీసుకోవడం వల్ల పర్మెంట్ ఉద్యోగులుగా భావించి, ప్రభుత్వ పథకా లైన అమ్మఒడి, విద్యా దీవెన, విద్యా వసతి నిలిపివేసారని తమకు వాటిని వర్తింపజేయాలని, ఇళ్ళ స్థలాలు కూడా ఇప్పించాలని అలాగే ఏపిసిఓఎస్‌ను పని చేస్తున్న 15 మందిని రెగ్యూలర్ చేయాల్సిందిగా, సాధ్యం కానిచో వారికి మినిమమ్ టైం స్కేల్ ఎంటిఎస్ అమలు చేసే విధంగా కృషి చేయాలని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. వారి సమస్యలను విని సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఈదురు రామ్మోహన్ రెడ్డి, బొలిగర్ల శ్రీనివాసులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎపియస్‌ఆర్‌టిసి ప్రయాణీకులకు లక్కీడిప్‌ద్వారా బహుమతులు



**కావలి, జనవరి21 ప్రభాతవార్త :** ప్రయాణీకులను ఆకర్షించడానికి కావలి ఎపియస్‌ఆర్‌టిసి డిపో ప్రారంభించిన పథకం విజయవంతంగా కొనసాగుతుందని కావలి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం ప్రయాణీకులకు లక్కీడిప్‌ద్వారా బహుమతులు అందచేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కావలి పట్టణానికి చెందిన డాక్టర్ రామస్వామి హాస్పిటల్స్‌వారి సహకారంతో ప్రారంభించిన ఈ పథకం ఎంతో విజయవంతంగా సాగుతుందన్నారు. ఆర్‌టిసి బస్సులో ఒక పెట్టెను ఏర్పాటుచేసి బస్సులో ప్రయాణించినవారు తమ టికెట్టువెనుక పేరు, ఫోన్‌నెంబర్‌వ్రాసి పెట్టెలో వేయాలన్నారు. నెలకు ఒకసారి లక్కీడిప్‌ద్వారా రూట్‌కు ఒకరిని ప్రయాణీకులను ఎంపికచేసి బహుమతులు అందచేయడం జరుగుతుందన్నారు. మంగళవారం లక్కీడిప్‌ద్వారా ముగ్గురును ఎంపికచేసి వారికి విలువైన చీరలు అందచేశారన్నారు. పెద్దపవని-లింగసముద్రం రూటులో కావలి పట్టణానికి చెందిన జి.శ్రీనివాసులు, కొమ్మి-కొండాపురం రూట్‌లో ఎర్రబల్లి గ్రామానికి చెందిన ఎస్‌కె.రఫి, అల్లూరు రూట్‌లో కావలికి చెందిన డి.వీరాంజనేయులు బహుమతులు అందుకున్నారన్నారు. బహుమతులను డిప్యూటి చీఫ్ ట్రాఫిక్‌మేనేజర్ ఎస్‌కె.షమీమ్ ప్రయాణీకులకు అందచేశారన్నారు. ఈ పథకానికి ఆర్థికసహకారం అందించిన డాక్టర్ మంచిగంటి రామస్వామికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ ట్రాఫిక్ కల్పనారెడ్డి, ట్రాఫిక్ సూపరిండెంట్ ఎం.రామకృష్ణ, బస్‌స్టేషన్ మేనేజర్ ఎం.రమేష్‌బాబు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ డాకారపు రవిప్రకాష్, ఎడిసి పి.మోహన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

## వరి పంటలపై రైతుల అప్రమత్తంగా ఉండాలి - ఏవో శ్రీలక్ష్మి



**కొడవలూరు(విడవలూరు), జనవరి 21, ప్రభాతవార్త :** మండలం గుండాలమ్మపాలెం, నార్త్ రాజుపాలెం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం ఏవో శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు వరిలో ఎలుకల నివారణకు సంబంధించి బ్రోమోడైలిన్ ఉచితంగా పంపిణీ చేసి రైతులందరూ కూడా ఒకేసారి పొలాలలో ఒకేరోజు ఎలుకల మందును ఉపయో గించుకోవాలని తద్వారా మంచి ఫలితాలు పొందవచ్చు అని సూచించారు. అదేవిధంగా రైతులందరూ పంట నమోదు చేయించుకోవాలని తెలియజేశారు. వరిలో దోమ ఉందని దోమ నివారణకు తోలి దశలో ట్రై ఫ్లూ మెజోఫైరీమ్ 10 శాతం యస్సి 94 యమ్ యల్ / ఎకరా పిచికారి చేసుకోవాలని సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఏఓ సిహెచ్‌ఎస్ లక్ష్మి, కె .విష్ణు ప్రియ, జి. కవిత, డి.శివ జ్ఞాన, టీడీపీ నాయకులు కోటంరెడ్డి,అమరేంద్ర రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పశువైద్యశిబిరాలును సద్వినియోగం



**వలేటివారిపాలెం జనవరి 21, ప్రభాతవార్త :** పశువైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని వలేటివారిపాలెం పశుసంవ ర్ధకశాఖ సహాయకసంచాలకులు కె.వి బ్రహ్మయ్య పశుపో షకలకు సూచించారు. మంగళవారం చుండి నేకునాంపురం గ్రామాల్లో స్థానిక పశువైద్యా ధికారి వంశీ అధ్యక్షతన వైద్యశిబిరాలు నిర్వహిం చారు. ఇందులోఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని పశుఆరోగ్యసంరక్షణపై పశుపోషకులుకు పలు సలహాలు సూచనలు చేశారు. పశువులకు వైద్యసేవలు అందించారు. ఈ కార్యక్రమంలో మాలకొండ దేవాలయ మాజీ ఛైర్మన్ చెరువుపల్లి మాల్యాద్రి, వైద్యసిబ్బంది అనుపమ, కిరణ్,రమేష్, శ్రీమన్, తరుణ ్,అశోక్,మౌనిక, చౌడయ్య, మనోహర్‌లతోపాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## కనకదుర్గమ్మసేవలో మాలకొండ భక్తబృందం



**వలేటివారిపాలెం జనవరి 21, ప్రభాతవార్త :** విజయవాడ కనకదుర్గమ్మ పరకామణిసేవలో మాల కొండ భక్తబృందం పాల్గొని పలు సేవాకార్య క్రమాలు నిర్వహించారు. కందుకూరు పరిసర గ్రామాల కు చెందిన పలు వురు భక్తులు మాలకొండలో గత కొంతకాలంగా స్వచ్ఛందంగా అన్నప్రసాదాల వితరణలో సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో బాగంగా పలువురు భక్తిభావంపై మక్కువ పెంచుకున్నారు. దీంతో అందుబాటులో గల దేవాలయాల్లో సైతం పాల్గొంటున్నారు. ఇందులో బాగంగానే మాలకొండ సేవకుల్లో పలువురు ఈ నెల 20,21 తేదీలలో విజయవాడ కనకదుర్గమ్మ తల్లిని దర్శించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. దుర్గమ్మ తల్లి తీర్థప్రసాదాలు అందుకున్నారు. అనంతరం దుర్గమ్మతల్లి (హుండీ లెక్కింపు కార్యక్రమం) పరకా మణిసేవలో పాల్గొని దుర్గమ్మతల్లి కృపకు పాత్రులయ్యారు. ఈ భక్తబృందంలో తొట్టెంపూడి రమణయ్య,గుత్తా మాల్యాద్రి,రావి సరిత, సిహెచ్ వెంకటేశ్వర్లు,నారాయణమ్మ తదితరులు ఉన్నారు.

## అక్రమాలు చేసింది వైసిపి నాయకులు మందిపాటి

**కొడవలూరు (విడవలూరు), జనవరి 21, ప్రభాతవార్త :** వైసిపి ప్రభుత్వంలో రాజుపాలెం గ్రామానికి చెందిన నాయకులు చేసిన అక్రమణాలపై త్వరలోనే చర్యలు తీసుకోవడం జరుగుతుందని టిడిపి నాయకులు మందిపాటి ప్రవీణ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భూములు, గ్రావులు, లేఅవుట్లు సంబంధించి పత్రాలు పొంది అధికారులను సస్పెండ్ వరకు తీసుకెళ్లి చలామని చేసే నాయకులు మాట్లాడటం విడ్డూరమన్నారు. ఎక్కడ చూసినా దౌర్జన్యం ప్రభుత్వ భూములను స్వాహా చేయడం వేరువేరు వ్యక్తులపై రిజిస్ట్రేషన్ చేయడం పూర్తి సమాచారం పత్రాలు స్వీకరించామని బుజమెత్తారు. అనంతరం కరకట మల్లికార్జున మాట్లాడుతూ మీరు తెల్ల పేపర్ లాంటివాళ్ళు మచ్చలు కనబడవు ఇక కనిపిస్తాం మీరు చేసిన అవినీతి పనులు వెలిక్కి తీయడం జరుగుతుంది. రాజుపాలెం సెంటర్లో కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎస్సీ కులానికి చెందిన వ్యక్తి దుకాణం ఏర్పాటు చేసుకుంటే రౌడీయిజం చేసి లాక్కోవడం అన్ని విషయాలు ప్రజలకు తెలిసినవే కోవూరు శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అడుగుజాడల్లో టిడిపి పార్టీ నడుస్తుంది కాబట్టే బంపర్ మెజారిటీతో గెలుపొందడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తురా ప్రవీణ్ కుమార్,నాప వెంకటేశ్వర్ల నాయుడు, చక్క మదన్,జొన్న శివకుమార్,కేతు వెంకటరమణారెడ్డి, భూలోకం విజయ్ కుమార్, కోడూరు సుధాకర్ రెడ్డి,రవికుమార్ రెడ్డి, కోవూరు వెంకీ, నక్క రమణయ్య, తుమ్మలపెంట అవినాష్, సూరి వినోద్, జడ్డా మహేష్, కోవూరు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్‌బోర్డు స్థలాన్ని పరిశీలించిన ఇన్‌స్పెక్టర్ ఖుదావన్



**అనుమసముద్రంపేట, జనవరి21, ప్రభాత వార్త:** ఏఎస్‌పేట మండలంలోని శ్రీకొలను గ్రామంలో ఆసుర్ ఖానా పీర్లచావిడికి సంబంధించిన సర్వే నెంబర్ 426లో గల 8 ఎకరాల 10సెంట్లు స్థలాన్ని జిల్లా వక్ఫ్‌బోర్డు ఇన్స్పెక్టర్ షేక్ ఖుదావన్ మంగళవారం పరిశీలించారు. శ్రీకొలను గ్రామంలోని సర్వే నెంబర్ 426లో గల వక్ఫ్‌బోర్డ్ స్థలాన్ని రెవెన్యూ అధికారులు తమ స్థలంగా చూపించారని ఓ వ్యక్తి చదును చేస్తుండగా సమాచారం తెలిసిన పీర్ల చావిడి భాగస్తులు వక్ఫ్‌బోర్డ్ ఇన్స్‌పెక్టర్‌కు సమారాం ఇచ్చారు. వెంటనే స్పందించిన ఇన్స్‌పెక్టర్ ఖుదావన్ సంఘటనా స్థలాన్ని పరిశీలించి పరిరక్షించారు. రెవెన్యూ అధికారులు తన స్థలంగా తనకు చూపడంతో తాను చదును చేశానని తనకు తెలియదని సదరు వ్యక్తి చెప్పినట్లు ఇన్స్‌పెక్టర్ తెలిపారు. రెవెన్యూ అధికారులు సర్వేయర్‌తో మాట్లాడగా వ్యక్తి స్థలం 427 సర్వే నెంబర్‌లో ఉందని మరోసారి సర్వే చేసి నిర్ధారిస్తామని రెవెన్యూ అధికారులు సర్వేయర్ తెలిపినట్లు వక్ఫ్‌బోర్డ్ ఇన్స్‌పెక్టర్ తెలిపారు. వక్ఫ్‌బోర్డ్ స్థలాన్ని ఎవరు కబ్జాలు చేయ కూడదని అలాచేసిన వారిపై వక్ఫ్‌యాక్ట్ ప్రకారం చట్టరీత్యా చర్యలు తీసుకొని ఎఫ్ఐఆర్‌నమోదు చేయబడుతుందన్నారు. పీర్లచావిడి భాగస్తులు ఎండి షకీల్, సయ్యద్‌రఫీ, వలిజాన్ తదితరులు పాల్గొన్నారు.

## అనధికారిక లేఔట్లకు నోటీసులు జారీ



**ఆత్మకూరు, జనవరి21, ప్రభాతవార్త:** నెల్లూరు నుడా వైస్‌చైర్మెన్ సూర్యతేజ ఆదేశాలతో ఆత్మకూరు పట్టణంలోని 10అనధికారిక లే అవుట్లకు విద్యుత్ కనెక్షన్లు తొలగించేందుకు నోటీసులు అందించామని విద్యుత్ శాఖ డిఇ ఐ. శ్రీనివాసులు తెలిపారు. ఈ 10 లేఅవుట్లకు సంబంధించిన అనుమతి పత్రాలను సమరి ్పంచమని ఆదేశాలు ఇచ్చామన్నారు. 15రోజుల లోపు అనుమతి పత్రాలు సమర్పించకపోతే వాటిని అనధికారిక లేఅవుట్లుగా గుర్తించి వాటికి ఉన్న విద్యుత్ కనెక్షన్ తొలగిస్తామని డిఇ తెలిపారు. విద్యుత్‌శాఖతోపాటు మున్సిపల్ అధికారులకు కూడా ఇదే విషయమై నెల్లూరు నుడా నుంచి ఉత్తర్వులు అందాయన్నారు.

## మర్రిపాడులో ఉచిత వైద్య శిబిరాలు



**మర్రిపాడు, జనవరి21, ప్రభాతవార్త:** మండలంలో ఉచిత పశువైద్య శిబిరాలు జనవరి 31వరకు జరుగుతా యని పశు సంవర్ధక శాఖ ఎడి డాక్టర్ గురుజయంతి తెలిపారు. మండలంలోని ఇర్లపాడు, రామానాయుడు పల్లి పంచాయతీల్లో ఉచిత శిబిరాలను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ వాతావరణ పరిస్థితులు అనుకూలించక పశువులు రోగాల బారిన పడి మత్యువాత పడుతున్నాయని దాంతో రైతు ఆర్థి కంగా చితికిపోతున్నాడన్నారు. రైతులకు అండగా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. గొర్రెలు, మేకలకు బొబ్బర వ్యాధి నివారణకు టీకాలు ఉచితంగా అందిస్తామన్నారు. పశువుల యజమానులు ఈ ఉచిత ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈకార్యక్రమంలో పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## బొమ్మరాజు చెరువులో పశువైద్య శిబిరం



**వింజమూరు, జనవరి21, ప్రభాతవార్త:** మండలంలోని బొమ్మరాజు చెరువు గ్రామంలో మంగళవారం పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు కె.రఘునాథ్ ఆధ్వర్యంలో జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్ లు శిబిరాన్ని ప్రారంభించారు. గ్రామంలోని పశువులు, దూడలు, గొర్రెలు, మేకలకు నట్టల నివారణా మందును లైవ్‌స్టాక్ సహాయకులు వై.కృష్ణయ్య అందజేశారు. ఈ శిబిరంలో వంద పశువులకు అవసరమైన చికిత్సలు అందజేశారు. 20పశువులకు సూడి పరిక్షలు నిర్వహించారు. ఈసందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పశువుల యజమానులకు వారి పశువులకు వచ్చే అనారోగ్యాల గురించి అవగాహన కల్పించి వాటికి అవసరమైన వైద్య చికిత్సలు చేసేందుకు ఈ శిబిరాలను నిర్వహిస్తున్నామన్నారు. పశు సంపదను కాపాడుకుంటే తమజీవనోపాదిని పశువుల యజమానులు పెంపొందించుకోవాలని కోరారు. ఈ శిబిరాన్ని కావలి పశుగణాభివృద్ధి శాఖ డిప్యూటీ డైరెక్టర్ మల్లారెడ్డి పరిశీలించారు. ఈకార్యక్రమంలో వార్డు సభ్యులు జయలక్ష్మి, పశు సహాయకులు వీరశేఖర్, రాజశేఖర్, వంశీ, పశువుల యజమానులు పాల్గొన్నారు.

## లెనిన్ 100వ వర్ధంతి



**కందుకూరు, జనవరి 21, ప్రభాతవార్త** కామ్రేడ్ లెనిన్ 100వ వర్ధంతి కార్యక్రమాన్ని స్థానిక కోటారెడ్డి భవన్లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం నియోజకవర్గ కార్యదర్శి బి.సురేష్‌బాబు అధ్యక్షతన జరగగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన సీపీఐ ప్రకాశం జిల్లా మాజీ కార్యదర్శి ఎం.వెంకయ్య లెనిన్ చిత్రపటానికి పూలమా లలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ దేశాలకు కమ్యూనిజం వ్యాప్తి చెందడంలో కామ్రేడ్ ఎన్ని పాత్ర గొప్పదని రష్యా సోవియట్ ఉద్యమాల తర్వాత ప్రపంచ దేశాలకి కమ్యూనిస్టు పార్టీలు వ్యాప్తి చెందాయని ఆయన అన్నారు. ఈ సందర్భంగా సీపీఐ నెల్లూరు జిల్లా సహాయ కార్యదర్శి పి.మాలకొండయ్య మాట్లాడుతూ కామ్రేడ్ లెనిన్ జీవితం పేద ప్రజలను సంపనున్నలు చేయడం కమ్యూనిజాన్ని వ్యాప్తి చేయడం ఆయన పాత్ర ముఖ్యమైందని, ఇప్పటికి ఆయన చనిపోయిన ఆయన భౌతిక కాయాన్ని పార్టీ శ్రేణులు ప్రజలు సందర్శార్థం అందుబాటులో ఉంచారని అంతటి గొప్ప మహా వ్యక్తి కామ్రేడ్ లెనిన్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయుసీ అధ్యక్షులు కార్యదర్శులు కే.మురళి, వై.ఆనంద్‌మోహన్, కార్యవర్గ సభ్యులు ఎస్‌కే హుస్సేన్, నత్త రామారావు, డి.ఆదినారాయణ, ఉప్పుటూరు మాధవరావు, ఎన్.నరసయ్య, ఏఐవైఎఫ్ అధ్యక్షులు కార్యదర్శులు సీహెచ్ దుర్గా ప్రసాద్, బి.చంద్రమోహన్, పార్టీ నాయకులు హరిబాబు, కోటేశ్వరరావు, సీతా రామయ్య, వీరాంజనేయులు పాల్గొన్నారు.

## కావలి కాలువ చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందిస్తాం!



**బిట్రగుంట జనవరి 21 ప్రభాతవార్త:** కావలి కాలువ ఎస్‌విపిఎం కాలువ చివరి వరకు నీరు అందించే దుకు కృషి చేస్తున్నట్టు కావలి కాలువ డిస్ట్రిబ్యూటర్ చైర్మన్ కండ్లగుంట మధుబాబునాయుడు చెప్పారు. ఎమ్మెల్యే దగుమాటి.కృష్ణారెడ్డి సూచనల మేరకు సాగు నీరు సక్రమంగా అందడంలేదనే రైతుల వినతి దృష్ట్యా మంగళవారం నీటి సంఘం అధ్యక్షులు. రైతులతో కలిసి ఎస్ పివిఎమ్ కాలువ, దామావరం మైనర్ కాలు వ చామాదల మైనర్ కాలువ కు వచ్చుసాగునీటిని పరిశీలన చేసారు ఎస్‌పివిఎమ్ కు వచ్చు కావలి కాలు వకు వచ్చు నీటిని 29.3 కె.ఎమ్ వద్ద చూసి కావలి కాలువకు వచ్చు నీటిని సంగం దగ్గర పెంచే విధ ముగా చేయాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోయారు. దీనిపైన ఎమ్మెల్యే స్పందించి సోమశిల ఎస్ఈ, ఈఈ లతో మాట్లాడి నీటిని పెంచాలని కోరడం జరిగిందని చెప్పారు. ఎమ్మెల్యే సూచనల తో చివరి ఆయకట్టుకు వరకు ఎక్కడ నీటి కొరత లేకుండా పంట కాల పరిమితి వరకు కాలువల పై మా కమిటీ అంతా తిరిగి నీటి నిర్వహణ లో లోపాలు లేకుండా చేస్తామని అదే విధంగా దామవరం కాలువ చివరకు నీరు వెళ్ళడం లేదని అడ్డంకులు ఉన్నాయని ఎమ్మెల్యే కు తెలపడంతో వెంటనే సంబందిత అధికారులతో మాట్లాడి ఎమ ర్జెన్సీగా నీటి అడ్డంకులు తొలగించేందుకు 2 లక్షలు మంజూరు చేయించి చివరి ఆయకట్టు అయిన దామ వరం, నారాయణ పురం రైతులు కే పని అప్ప చెప్పి పనులు ప్రారంభించారని తెలిపారు. ఈ సందర్భంగా రైతులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారన్నారు. ఎస్‌పివిఎమ్ 1అధ్యక్షుడు యర్రాం. వెంకటేశ్వర్లు రెడ్డి ఎస్‌పివిఎమ్ 2 అధ్యక్షుడు యన్నాబత్తి న. రమణయ్య ధామవరమ్ కాలువ ఉపాధ్యక్షుడు కప్పర.రాధాకృష్ణ ఉపాధ్యక్షులు కృష్ణారెడ్డిరైతు నాయకులు ఇతా మహేశ్వర, మారుబోయిన గోపాలు, మాజీ సర్పంచ్ రమేష్ రెడ్డి, పులి.మాధవ పాల్గొన్నారు.

## వైభవంగా పల్లకి సేవ



**కోవూరు జనవరి 21 ప్రభాతవార్త :** కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో పుష్యమాస మంగళవారం పర్వదినం సందర్భంగా ఆలయంలో స్వామివారికి ప్రధాన అర్చకులు నాగరాజాచార్యుల ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం స్వామివారికి నాగవల్లి పత్రాలతో ప్రత్యేక పూజలు చేపట్టారు. పల్లకి సేవ కార్యక్రమాన్ని కన్నులపండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రుత్వికులు సుబ్బయ్యస్వామి, నందకుమార్ స్వామి, ఫణీంద్రస్వామి, తదితరులు ఉన్నారు.

## నిరుపేద గిరిజనులకు దుప్పట్లు పంపిణి



**జలదంకి, జనవరి21, ప్రభాతవార్త:** స్థానిక గౌరవరం మేజరు కాలువ గట్టు, తూర్పుదొరువు సమీపంలో నివాస ముంటున్న నిరుపేద గిరిజన కుటుంబాల వారికి కావలి డివిజన్ పిహెచ్‌పి అధ్యక్షుడు, ప్రగతి ఎడ్యుకేషనల్ సొసైటి చైర్మన్ డాక్టర్ పివి రమణయ్య మంగళవారం దుప్పట్లుపంపిణి చేశారు . ఆయన తల్లి పిడుగు ఆదెమ్మ 15వ వర్ధంతి సందర్బంగ రమణయ్య పంపిణీకి శ్రీకారం చుట్టారు. ఈకార్యక్రమానికి జలదంకి తహసిల్దార్ ప్రమీల, ఎస్ఐ లతీవున్నీష, మండల తెలుగుదేశంపార్టీ అ ధ్యక్షుడు పులిగుంట మధుమోహన్‌రెడ్డి, లోక్‌సత్తా మాల కొండారెడ్డి, జలదంకి ఉపసర్పంచ్ కూరపాటి మాల కొండారెడ్డి, ఆర్‌ఎంపి డాక్టర్ సుబ్రహ్మణ్యంలు హాజరై తమ చేతులమీదుగ నేదలకు అందజేశారు. ఈసందర్బంగ వారు రమణయ్య సేవలను కొనియాడారు.

## అలరించిన సిపిఎం కళాజాత



**జలదంకి, జనవరి21, ప్రభాతవార్త:** జలదంకి మండలంలో సిపిఎం కళాజాత అందరిని ఎంతగానో అల రించింది. ఆపార్టీ 27వ రాష్ట్ర మహాసభలు నెల్లూరులో ఫిబ్రవరి 1,2,3 తేదీలలో జరుగు సందర్భాన్ని పుర ష్కరించు కొని జయప్రదం చేయాలని పిలుపునిస్తు కళాజాత మంగళవారం జలదంకికి విచ్చేసిం ది. ఉదయంపూట స్థానిక ఆర్‌టిసి బస్టాండ్ కూడలిలో కళాకారులు సభ ఉద్దేశ్యం, హాజరయ్యే నేతలు తదితరాలను వివరించారు. పోరాటాల పురిటిగడ్డలో పుచ్చలపల్లి సుందరయ్య, డాక్టర్ రామచంద్రారెడ్డి జక్కా వెంకయ్య తదితర యోధులు, రచియిత్రి మొల్ల, మహాకవి తిక్కన లాంటి ఎందరో ప్రముఖులు జన్మించిన సింహపురి గడ్డపై మహాసభలు జరుపుకోవడం గర్వకారణం అంటు జాత సభ్యులు పిలుపునివ్వడంతో జనాలనుంచి మంచి స్పందన కనిపించింది. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలు, హామీలను తుంగలోత్రొక్కి పాలన సాగిస్తున్న వైనంపై వారు ఆలపించిన గీతాలు అందరిని అలరించాయి. అనంతరం సిపిఎం జిల్లా కమిటిసభ్యుడు తాళ్ళూరు మాల్యాద్రి ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయంగ భవిష్యత్తులో ప్రజా ఉద్యమాలు నిర్వహించేందుకు తోడ్పాటు నందించాల్సిందిగ పిలుపునిచ్చిన సందర్బంలో కూడ మంచిరెస్పాన్స్ కనిపించడం విశేషం ఈకార్యక్రమంలో సిపియం సీనియర్ నాయకులు రావి మాల్యాద్రి, మేలంగి ఆంతోనిబాబు తదితర పార్టీ క్యాడర్ పాల్గొన్నారు.

## వాహనదారులకు సూచనలు చేస్తున్న సిఐ



**ఆత్మకూరు, జనవరి21, ప్రభాతవార్త:** పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతా వారోత్సవాలు జరుగుతున్న క్రమంలో మంగళవారం ఆత్మకూరులోని మున్సిపల్ బస్టాండ్ వద్ద స్థానిక సిఐ గంగాధర్ పట్టణ ఆటో డ్రైవర్లకు , ద్విచక్రవాహన దారులకు వాహన చట్టాలపై పలు సూచనలు చేశారు. ఈసందర్భంగా సిఐ మాట్లాడుతూ వాహనాలు నడిపే సమయంలో వాహన చట్టానికి లోబడి జాగ్రత్తలు పాటిస్తే ఎటువంటి ప్రమాదాలు జరగవన్నారు. ప్రమాదాలు జరిగినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, ప్రమాదానికి గురైన వారిని హాస్పెటల్‌కు తరలించాలన్నారు. ప్రస్తుతం కొత్తగా వచ్చిన వాహన చట్టంలో వాహన ఇన్సూరెన్స్ తప్పనిసరిగా ఉండాలన్నారు. రోడ్డు భద్రతా అంశాలకు సంబంధించిన ని కరపత్రాలను గ్రెడ్ స్వచ్ఛందసంస్థ ప్రతినిధి వాగాల శ్రీహరిఅందించగా సిఐ గంగాధర్ వాటిని ఆవిష్కరించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని లేకపోతే కేసు నమోదు చేస్తామన్నారు. మున్సిపల్ బస్టాండ్ నుండి పోలీస్‌స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆటోడ్రైవర్లు, ప్రజలు పాల్గొన్నారు.

## పోలీసు శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై అవగాహన ర్యాలీ




**కందుకూరు, జనవరి 21, ప్రభాతవార్త** కందుకూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కే.వెంకటేశ్వరరావు మంగళవారం పట్టణంలోని రోడ్డు భద్రతపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయం వద్ద నుండి ఎన్టీఆర్ సర్కిల్ వరకు విద్యార్థులు రోడ్డు భద్రతపై నినాదాలు చేసుకుంటూ ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ ర్యాలీగా వెళ్లారు. ఎన్టీఆర్ సర్కిల్ వద్ద మానవహారంగా ఏర్పడి, ట్రాఫిక్‌రూల్స్ పా టించాలని, పోలీసులకు సహకరించాలని, రోడ్డు భద్రత అనేది ప్రజలందరి బాధ్యత అని ప్లకార్డులు ప్రద ర్శిస్తూ వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పలువురు భక్తులు మాట్లాడుతూ యువకులు మద్యం సేవించి వాహనాలు నడపరాదని, అతి వేగంతో వాహనాలు నడిపి ప్రమాదాలకు గురి కావద్దని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా శిరస్త్రానం ధరించాలని, ప్రమాదాలు జరగకుండా మనమే జాగ్రత్త వహించాలని ప్రతి ఒక్కరికి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సై సాంబశివయ్య, రూరల్ పోలీసు స్టేషన్ ఎస్‌బీఐ బి.మహేంద్ర నాయక్, టీఆర్‌ఆర్ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ కోటపాటి నరేష్ రాజా, జడ్పీ హైస్కూల్ బాయ్స్ అండ్ గర్ల్స్ విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## అలసత్వం వహిస్తే చర్యలు



**ఉదయగిరి, జనవరి 21, ప్రభాతవార్త** మండల కేంద్రమైన ఉదయగిరి స్థానిక శ్రీశక్తి భవనంలో నియో జకవర్గ స్థాయి ఉపాధి హామీ సిబ్బందితో మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భం గా మాట్లాడు తూ సిబ్బందికి అప్పగించిన పనులు పురోగతిపై మండలాల వారీగా అడిగి తెలుసుకున్నారు. ఉపాధి హామీ పని కల్పించమని అడిగిన ప్రతి కూలీకి పని కల్పించాలని ఆమె అన్నారు. అలాగే ఫీల్డ్ అసిస్టెంట్లు పనులు గుర్తించి ఉపాధి కూలీలకు పని కల్పించాలని అన్నారు. ఎవరైనా నిర్లక్ష్య ధోరణితో పని చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో సిబ్బందికి నిర్దేశించిన లక్ష్యాలను సాధించడంలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని జిల్లా పీడీ గంగ భవాని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీడీ నియోజకవర్గం ఏపీవోలు టీఏలు ఈసీలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, సీనియర్ మెట్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక విద్యుత్ అదాలత్

**అల్లూరు, జనవరి 21, ప్రభాతవార్త:** అల్లూరు విద్యుత్ శాఖ సబ్ డివిజన్ కార్యాలయం నందు జనవరి 23వ తేదీ ప్రత్యేక విద్యుత్ అదాలత్ నిర్వహిస్తున్నామని విద్యుత్ శాఖ వినియోగదారులు సమస్యల పరిష్కారం కొరకు ప్రత్యేక విద్యుత్ అదాలత్ సద్వినియోగం చేసుకోవాలని అల్లూరు విద్యుత్ శాఖ ఏఈ ఎస్కే మస్తాన్ షరీఫ్ ఒక ప్రకటనలో తెలిపారు ప్రత్యేక విద్యుత్ అదాలత్ కార్యక్రమంలో చైర్ పర్సన్ వి శ్రీనివాస ఆంజనేయమూర్తి రిటైర్డ్ జడ్జి ఆర్థిక సభ్యులు కె.వి రామ్మోహన్ రావు సాంకేతిక సభ్యులు ఎస్ ఎల్ అంజని కుమార్ పాల్గొంటారని అల్లూరు కావలి కందుకూరు టౌన్ మరియు కందుకూరు రూరల్ పరిధిలోని సెక్షన్లకు సంబంధించి ప్రత్యేక విద్యుత్ ఆదాలత్ నిర్వహించబడును కావున విద్యుత్ వినియోగదారుల యొక్క పరిష్కారం గాని సమస్యలు రాతపూర్వక ఫిర్యాదు ద్వారా తెలియపరచి వారి సమస్యలను ప్రత్యేక విద్యుత్ అదాలత్ లో పరిష్కరించుకోవాల్సిందిగా తెలియజేశారు

## అధ్యాపకురాలికి జాతీయ ప్రతిభా అవార్డు



**అల్లూరు, జనవరి 21, ప్రభాతవార్త:** అల్లూరు నగర పంచాయతీ పరిధిలోని నార్త్ మోపూరులోని శ్రీ చైతన్య ఆర్ట్స్ అండ్ సైన్స్ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న కే కనకవల్లి తెలుగు మరియు సంస్కృత అధ్యాపకురాలికి సావిత్రిబాయి పూలే జాతీయ ప్రతిభ అవార్డు అందుకున్నారు అని కళాశాల కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ కే శివకుమార్ తెలియజేశారు గుంటూరు శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరం ఆటోరియంలో ప్రవేట్ లెక్చరర్స్ టీచర్స్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకుడు నాగయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన అవార్డుల ప్రధానోత్సవం లో ఎమ్మెల్సీ కె ఎస్ లక్ష్మణరావు చేతుల మీదుగా అధ్యాపకురాలు కే కనకవల్లి అవార్డు అందుకున్నారు గత 22 సంవత్సరములుగా ఉభయ భాషల్లో ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్దడం తో పాటు అంకితభావంతో విధులు నిర్వహిస్తున్నందుకు ప్రతిభ పుష్కరం వరించిందని కళాశాల డైరెక్టర్ పి.ఖాజా రహమతుల్లా ,కళాశాల సిబ్బంది కొనియాడారు

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి



**ఉదయగిరి, జనవరి 21, ప్రభాతవార్త** ఉదయగిరి మండల పరిధిలోని మాసాయిపేట మలుపు వద్ద మంగళవారం మోటార్ బైక్ అదుపు తప్పి బోల్తా పడిన ఘటనలో ఇద్దరికి గాయాలైన విషయం తెలిసింది. గాయపడిన వారిలో సున్నం వారి చింతల గ్రామానికి చెందిన గోగుల రత్తయ్య పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం తరలిస్తుండగా మార్గమధ్యలో చనిపోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని ఉదయగిరి ఎస్సై ఇంద్రసేనారెడ్డి పరిశీలించి వివరాలు సేకరించారు.

## ఆయుర్వేద వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు జనవరి 21 ప్రభాతవార్త :** కోవూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసి ఉన్న ప్రభు త్వ ఆయుర్వేద వైద్య సేవలను ప్రజలు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ఆయుర్వేద వైద్యులు డాక్టర్ గంగాధర్ తెలిపారు. కోవూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వాతావరణంలో వచ్చిన మార్పుల కారణంగా పలు రకాల రోగాలు ప్రజలకు సోకే అవకాశంఉందన్నారు. ముఖ్యంగా జలుబు, దగ్గుతో పాటు జ్వరాలు కూడా సోకే అవకాశం ఉందన్నారు. జ్వరాల కారణంగా కీళ్ల నొప్పులు, ఒళ్లు నొప్పులు రావడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ప్రస్తుత ఈ సీజన్‌లో దగ్గు, ఆయాసం ఉన్నవారు తప్పనిసరిగా ఆయుర్వేదంలో మంచి రోగనిరోధక శక్తిని పెంచే మందులు ఉన్నాయని, వీటిని వారు పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలన్నారు. ఆయుర్వేదంలో మొండి జబ్బులు సైతం నయం చేసే మందులు ఎన్నో ఉన్నాయన్నారు.

## 22న అన్ని పంచాయతీల్లో గ్రామ సభలు



**కోవూరు జనవరి 21 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో బుధవారం గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలకు గానూ తప్పనిసరిగా ప్రతి పంచాయతీలో గ్రామ సభలను ఏర్పాటు చేసి గ్రామానికి సంబంధించిన అభివృద్ధి ప్రణాళికలను 30వ తేది లోగా ఆన్‌లైన్‌లో నమోదు చేసేలా పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపీడీవో శ్రీహరిరెడ్డి అన్నారు. కోవూరులోని మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఆయన మండలంలోని అన్ని పంచాయతీల కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామసభలో అభివృద్ధికి సంబంధించిన ప్రణాళికలను రూపొందించి వాటికి గ్రామ సభ ఆమోదం తీసుకుని వాటిని యాప్‌లో నమోదు చేయాలన్నారు. ఈ విషయంలో సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈవోపీఆర్డీ శ్రీనివాసులు, మండలంలోని అన్ని పంచాయతీల కార్యదర్శులు ఉన్నారు.

## ఎరువుల యాజమాన్యం తప్పనిసరి



**కోవూరు జనవరి 21 ప్రభాతవార్త :** వ్యవసాయం సాగు చేసే రైతులు తప్పనిసరిగా ఎరువుల యాజమాన్యం పాటించాలని మండల వ్యవసాయాధికారిణి ఇందిరావతి తెలిపారు. కోవూరు మండలం వేగూరు గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా రైతులకు పలు విషయాలపై అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని ఎరువుల మోతాదులు పూర్తయిన రైతులు ప్రస్తుతం ఎటువంటి ఎరువులు వాడవలసిన అవసరం లేదన్నారు. ఇంకా 1,2 మోతాదులో ఎరువులు వేయవలసిన రైతులు తప్పకుండా యూరియా , పొటాష్‌ను అంతకుముందు వేసిన మోతాదులో లెక్కగట్టి ప్రస్తుతం వేసుకోవాలన్నారు. పోటాకు దశలో అగ్గి తెగులు, మెడవిరుపు, పుచ్చపురుగు వంటి తెగులు రాకుండా ఉండాలంటే తప్పనిసరిగా పొటాష్‌ను వాడుకోవాలన్నారు. దోమ ఉధృతి తక్కువగా ఉన్న సమయంలో వేప నూనెను పిచికారి చేసుకోవాలన్నారు. అదేవిధంగా ఎలుకల నివారణకు రైతులు తప్పనిసరిగా సామూహికంగా ఈ నివారణ కార్యక్రమం చేపట్టాలని ఈ సందర్భంగా రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ రవిశంకర్, గ్రామ వ్యవసాయ సహాయకులు చైతన్య, సుభాషిణి, రైతులు ఉన్నారు.

## రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది



**కోవూరు జనవరి 21 ప్రభాతవార్త :** కోవూరు మండలం మోడేగుంట గ్రామపంచాయతీ పరిధిలో మంగళవారం పశు ఆరోగ్య శిబి రాలను వేగూరు పశు వైద్యులు డాక్టర్ షబానా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పశువులకు ఉచితంగా పలు పరీక్షలు నిర్వహించి వారికి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మోడేగుంట గ్రామ టీడీపీ సీనియర్ నాయకులు శ్రీధర్‌నాయుడు మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి ఈ ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందన్నారు. ఈ విధమైన పశు వైద్య ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రస్తుత సీజన్‌లో పశువులకు సోకే వ్యాధులపై పాడి రైతులకు అవగాహన కల్పించి ఈ శిబిరంలో సూడి నిర్ధారణ పరీక్షలు , వ్యాధి నిరోధక టీకాలు, మందులు కూడా వారికి పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మోడేగుంట గ్రామ పరిధిలోని పాడి రైతులు , పశు సహాయకులు ఉన్నారు.

## జమ్మిపాలెంలో పశు వైద్య శిబిరం



**జమ్మిపాలెం( కోవూరు)జనవరి 21 ప్రభాతవార్త :** కోవూరు మండలం ఇనమడుగు పంచాయతీ జమ్మిపాలెం గ్రామంలో మంగళవారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సూచనల మేరకు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఆదేశాలతో ఉచిత పశు వైద్య శిబిరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ సీనియర్ నాయకులు గుత్తికొండ వెంకయ్య, చింతలపూడి పెంచలయ్యలు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు నూటికి నూరుశాతం అర్హత కలిగిన వారందరికీ అందజేయాలన్నదే ఈ ప్రభుత్వం యొక్క ప్రధాన ఉద్దేశమన్నారు. ప్రభుత్వం ప్రస్తుత సీజన్‌లో పాడి పశువులకు, మేకలకు, గొర్రెలకు సీజనల్ వ్యాధులకు సంబంధించి మందులు ఇవ్వడం, టీకాలు వేయడం వంటి పరీక్షలు నిర్వహించడం వలన ఈ పాడి రైతులకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. లేగుంటపాడు పశు వైద్యులు డాక్టర్ ప్రీతి మాట్లాడుతూ జమ్మిపాలెం గ్రామంలో నిర్వహించిన ఈ శిబిరంలో గర్భ నిర్ధారణ పరీక్షలను నిర్వహించి పాడి రైతులకు పలుసూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు దోనిపర్తి పురుషోత్తమ్, పశు సహాయకులు, పాడి రైతులు ఉన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాలు నివారించండి



**రాపూరు జనవరి 21 ప్రభాతవార్త** రోడ్డు భద్రతా నియమాలను పాటించి రోడ్డు ప్రమాదాలను నివారించాలని రాపూరు సర్కిల్ ఇనస్పెక్టర్ సత్యనారాయణ కోరారు. జాతీయ రహదారుల భద్రతావారో త్సవాల సందర్భంగా సోమవారం రా పూరులో ఆర్‌టిసి డిఎం అనీల్‌కుమా ర్, ఎస్ ఐ వెంకట రాజేష్ ఆద్వర్యంలో అవ గాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సంద˘ర్భంగా ఆయన మాట్లాడుతు వాహనాలు నడిపే సమయంలో డ్రైవర్లు ఎల్లప్పుడు అప్రమత్తంగా ఉండాలని కోరారు. దీంతోపాటు ద్విచక్రవాహనదారులు ఇతర వాహనదారులు తప్పని సరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. వేగం కన్నా ప్రాణం మిన్న కాబట్టి వాహనం నడిపే సమయంలో డ్రైవింగ్‌పైన దృష్టి పెట్టాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో పెద్దఎత్తున ఆర్టీసి డ్రైవర్లు, వివిధ పాఠశాలల విద్యార్ధిని విద్యార్థులు, పోలీసులు పాల్గొన్నారు.

## ప్రజావైద్యులు, జనంమనిషి డాక్టర్ రామ్ జయంతి సభలో పలువురు వక్తలు



**కావలి, జనవరి21 ప్రభాతవార్త** ప్రజావైద్యులు, జనంమనిషి డాక్టర్ పుచ్చలపల్లి రామచంద్రారెడ్డిఅని పలువురు వక్తలు కొనియాడారు. ముసునూరు జెడ్పిపి ఉన్నత పాఠశాలలో డాక్టర్ రామ్‌సెంటర్ విశ్వోదయ ఆధ్వర్యంలో డాక్టర్ రామ్ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సభకు అద్యక్షత వహించిన హెచ్‌ఎమ్ లావణ్య మాట్లాడారు. డాక్టర్ పుచ్చలపల్లి రామచంద్రారెడ్డి గొప్పవైద్యుడని, మానవత్వం మూర్తీభవించిన మహామనిషి అని తెలిపారు. డాక్టర్ రామ్‌సెంటర్ ఛైర్మన్ మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ రామ్ నెల్లూరు నగరంలో నడుస్తున్న రామచంద్రారెడ్డి ప్రజావైద్యశాల వ్యవస్థాపకుడని, కావలి పట్టణానికి చెందిన విశ్వోదయ కళాశాలల వ్యవస్థాపకుడు డిఆర్‌కు స్ఫూర్తి అని తెలిపారు. వైద్యునివద్దకు రోగికాక రోగిదగ్గరకే వైద్యుడు వెళ్లాలని అభ్యుదయవాది అన్నారన్నారు. డైరక్టర్ కూనంతాతిరెడ్డి మాట్లాడుతూ డాక్టర్ రామ్ ప్రజావైద్యుడని, జనంమనిషి అని ఆయన ఒక అసాధారణ వ్యక్తి అని ఎందరో బేర్‌ఫూట్ డాక్టర్లను ఆయన తయారుచేశారని తెలిపారు. అప్పట్లో ఆయన వేలాదిమంది పేదప్రజలకు ఉచితంగా వైద్యసేవలు అందించిన మానవతా సంపన్నుడని నివాళులర్పించారు. సామాజిక కార్యకర్త మాలకొండారెడ్డి మాట్లాడుతూ బీడి కార్మికుల సమ్మె, రిక్షాకార్మికుల సమస్యల గురించి ఉద్యమాల్లో స్వయంగా పాల్గొని డాక్టర్ రామ్ న్యాయం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రఫి, ప్రసన్నలక్ష్మి, సత్యవేదం, శివయ్య, రాజేశ్వరి, పద్మజ, అంజయ్య, సుధాకర్‌రెడ్డి, ప్రసాద్, రామకృష్ణ, రమణయ్య, రహంతుల్లా, మేరిచంద్రిక, గోవిందమ్మ, కనకలక్ష్మి, గంగాధర్‌రావు, తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

## సంగంలో రోడ్డు భద్రతా వారోత్సవాలు



**సంగం జనవరి 21 ప్రభాతవార్త :** సంగంలో ఎస్ఐ రాజేష్ నేతృత్వంలో రోడ్డు భద్రతా వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పోలీస్‌స్టేషన్ నుండి హైవే వరకు విద్యార్థులతో అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రాజేష్ మాట్లాడుతు ద్విచక్రవాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని చెప్పారు. మద్యసేవించి వాహనాలు నడపరాదని హెచ్చరించారు. వాహనదారులు తప్పకుండా నియమనిబంధనలు పాటించి క్షేమంగా ఇల్లు చేరాలని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో నేతాజి కళాశాల విద్యార్థులు, పోలీసు కానిస్టేబుల్స్ ఉన్నారు. జాతీయ రహదారిపైన మానవహారం నిర్వహిం చారు. ఈకార్యక్రమంలో ఎఎస్ఐ జాకీర్‌బాషా, హెడ్ కానిస్టేబుల్ శిఖామణి, పాల్గొన్నారు.

## ప్రజా ప్రయోజనాలను గాలికి వదిలేసిన జగన్



**నెల్లూరు, జనవరి 21, ప్రభాతవార్త- వైద్యం** రాష్ట్ర ప్రజా ప్రయోజనాలను వైసీపీ పార్టీ, మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి గాలికి వదిలేశాడు అని తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పటాన్ సాబిర్ ఖాన్ మంగళవారం నగరంలోని రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో షాబీర్ ఖాన్ విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని ఆనాడు రాష్ట్రంలో పోరాటాలు జరుగుతుంటే వాటి ఊసేఎత్తకుండా రాష్ట్ర కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఆంధ్రప్రదేశ్ మణిహారమైన ఉక్కు కర్మాగారం కొరకు నిరంతరం కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి నేడు సంక్షోభంలో పూడుకుపోయిన విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కాపాడేందుకు రూ.11,448 కోట్లు ఆర్థిక ప్యాకేజీని సాధించారు. ఈ మొత్తానికి కేంద్ర ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ ఆమోదముద్ర వేసింది. విశాఖ ఉక్కును ప్రైవేటు పరం చేయాలి, ఉక్కు ఆస్తులను అమ్ముకోవాలని జగన్‌రెడ్డి ప్రయత్నిస్తే విశాఖ ఉక్కును ఏ విధంగా ఏటా 73 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తికి సామర్థ్యమున్న విశాఖస్టీల్ ప్లాంట్ ప్రభుత్వ రక్షణ కారణంగా అప్పుల్లో కూరుకుపోయింది. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోనే ఉత్తరాంధ్ర అభివృద్ధితో పాటు విశాఖ ఉక్కు పరిశ్రమపై ప్రత్యేక దృష్టి సారించింది. సంక్షోభం నుంచి గట్టెక్కాలంటే రూ.18 వేల కోట్లు అవసరమని విశాఖ పర్యటనకు వచ్చిన కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామి టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, ఎంపీ భరత్ తదితరులు విన్నవించిన కొద్ది రోజులకి ఎమర్జెన్సీ అడ్వాన్స్ ఫండ్ కింద జీఎస్టీ చెల్లింపులకు రూ.500 కోట్లు, ముడిసరుకు సంబంధించి బ్యారకు అప్పులు చెల్లింపులకు రూ.1,350 కోట్లు చొప్పున మొత్తం రూ.1,660 కోట్లను రెండు విడతల్లో కేంద్రం ఆర్థిక సాయం అందించింది. నేడు స్టీల్ ప్లాంట్ సంక్షోభం నుంచి ఆదుకునేందుకు చంద్రబాబు కృషికి ఫలితంగా రూ.11,440 కోట్లు సాయాన్ని కేంద్ర ప్రకటించడం అభినందనీయమన్నారు. 1994 నష్టాల పేరుతో బీఐఎఫ్ఆర్ ప్రమాదం ఏర్పడితే దాన్ని అధిగమించేందుకు ఎర్రన్నాయుడు నేతృత్వంలో టీడీపీ ఎంపీలు పోరాటంతో కాంగ్రెస్ ప్రభుత్వం వెనక్కి తగ్గిందన్నారు. తప్పుడు కూతలతో వైసీపీ ఎంత దుష్ప్రచారం చేసినా వారి మాటలను వినే పరిస్థితుల్లో ప్రజలు లేరన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు పార్లమెంట్ కార్యదర్శి క్లస్టర్-5 ఇన్‌ఛార్జి కనపర్తి గంగాధర్ మైనార్టీ నాయకులు షేక్ రియాజ్ పాల్గొన్నారు.

## బుచ్చిలోరోడ్డు భద్రతా వారోత్సవాలపైన ర్యాలీ




**బుచ్చి జనవరి 21 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం పట్టణంలో సిఐ శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో జాతీయ రహదారి భద్రతా వారోత్సవాలు నిర్వహి ంచారు. ఈ సందర్భంగా పట్టణంలోని అంబద్కర్ విగ్రహం వద్ద నుండి బస్టాండ్ సెంటర్ వరకు విద్యార్థులతో కలిసి ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతు జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు రోడ్డు భద్రత వారో త్సవాలు నిర్వహిస్తున్నామని అన్నారు. యువత లైసెన్స్‌లు పొంది వాహనాలు నడపాలని ఆయన సూచించారు. ద్విచక్రవాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని అన్నారు. కారు నడిపే వారు సీటు బెల్ట్ తప్పకుండా పెట్టుకోవాలని సూచించారు. రోడ్డు భద్రతపై ఫిబ్రవరి 15 న భద్రతా మాసోత్సవాలు నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సంతోష్‌రెడ్డి, పోలీస్ సిబ్బంది, విద్యార్థులున్నారు.

## మమ్మల్ని ఆదరించిన ప్రజలు వెంటే మేముంటాం



**నెల్లూరు రూరల్, జనవరి 21, ప్రభాతవార్త :** నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని కొత్త వెల్లంటి గ్రామంలో 14వ రోజు ప్రారంభమైన గడపగడపకు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి కార్యక్రమం కొత్తవెల్లంటి గ్రామంలో కోటంరెడ్డి గిరిధర్ రెడ్డికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ప్రతి ఇంటిలో హారతి ఇచ్చి, మహిళలు నుదుటున తిలకం దిద్దారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు, ప్రజా సమస్యలను తెలుసుకుంటూ టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ముందుకు సాగుతున్నారు. ప్రతి ఇంటికి వెళ్లి స్థానిక ప్రజలను పలకరించి వారి సమస్యలను తెలుసుకుంటున్నారు. నిత్యం ప్రజల కోసం ప్రజల్లోనే ఉంటామని హామీ ఇచ్చారు. గడపగడపకు వెళుతూ ప్రజలు చెబుతున్న వినతులు సమస్యలను స్వీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామంటూ భరోసానిస్తున్నారు. కోటంరెడ్డి బ్రదర్స్ ప్రతినిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలపై పోరాటమే మా లక్ష్యమని ఆయన తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక నెల్లూరు రూరల్‌లో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామని ప్రజలకు వివరించారు. మన ప్రభుత్వానికి ప్రజలందరూ అండగా నిలవాలని పిలుపునిచ్చారు.

## రోడ్డు భద్రత నియమాలు తప్పక పాటించాలి





**కోవూరు జనవరి 21 ప్రభాతవార్త :** రోడ్డు భద్రత నియమాలను ప్రతి ఒక్కరూ తప్పక పాటించాలని కోవూరు సీఐ సుధాకర్ రెడ్డి తెలిపారు కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం భద్రత వారోత్సవాల సందర్భంగా హెల్మెట్ల పై అవగాహన కల్పించే కార్యక్రమాన్ని చేపట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం ద్విచక్ర వాహన చోదకులు రోడ్డు భద్రత నియమాలు సక్రమంగా పాటించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం వలన ప్రమాదాలు జరుగుతున్నాయి అన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని ద్విచక్ర వాహన చోదకులు హెల్మెట్లు. కార్ నడిపేవారు తప్పనిసరిగా సీటు బెల్టు ధరించాలన్నారు. ముఖ్యంగా రహదారిలో ప్రయాణించే సమయంలో అత్యవసర సర్వీసు గల వాహనాలకు తప్పనిసరిగా దారి ఇచ్చేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు ఈ ర్యాలీ కారణంగా చుట్టుపక్కల గ్రామాల్లోని ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేలా తగు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.. సందర్భంగా కోవూరు సీఐ సుధాకర్ రెడ్డి ఎస్ఐ రంగనాథ్ గౌడ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే సందీప్ కుమార్ అధ్యాపకులు విద్యార్థులు ద్విచక్ర వాహనాలపై హెల్మెట్లు ధరించి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు

## ట్రాన్స్‌ఫార్మర్ల మెయింటెనెన్స్ తప్పనిసరి



**నెల్లూరు, జనవరి 21, ప్రభాత వార్త-వైద్యం :** ట్రాన్స్‌ఫార్మర్ల మెయింటినెన్స్ ఖచ్చితత్వంతో తప్పనిసరిగా పని చేయాలని నెల్లూరు టౌన్ డివిజన్ ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం.శ్రీధర్ సూచించారు. మంగవారం రూరల్ నియోజకవర్గం పరిధిలోని డీఎస్ఆర్ సబ్ స్టేషన్‌లో ఇండస్ట్రియల్ ఎస్టేట్ సెక్షన్ సిబ్బందితో రివ్యూ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ రాబోవు వేసవిని దృష్టిలో పెట్టుకుని ఇప్పటికే ఈ సెక్షన్‌లో 7 ఇంప్రూవ్‌మెంట్ ట్రాన్స్‌ఫార్మర్స్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అలాగే స్టాఫ్ వారి పరిధిలో ఎక్కడ విద్యుత్ తీగలకు క్రీపర్స్ లేకుండా చూసుకోవాలన్నారు. అలాగే సంస్థకు రావాల్సిన బకాయిలు వసూళ్ల వేగవంతం చేయాలని తెలిపారు. ఒక 100 కేవీఏ సామర్థ్యం గల ఇంప్రూవ్‌మెంట్ ట్రాన్స్‌ఫారం పెట్టాలంటే దాదాపు పది లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని , అలాంటిది ఇప్పటికే 7 ఇంప్రూవ్‌మెంట్ ట్రాన్స్‌ఫార్మర్స్ ఈ సెక్షన్‌లో పెట్టామని తెలిపారు. డీసీ లిస్టు కొంత మంది పక్కాగా చేయడం లేదని వారు తమ పద్ధతులు మార్చుకొని నెక్స్ట్ రివ్యూ మీటింగ్‌కు ప్రోగ్రెస్ చూపించాలని తెలియజేశారు. అలా చేయని పక్షంలో క్రమశిక్షణ చర్యలు తీసుకుంటానని తెలిపారు. అందుకు కలిసికట్టుగా పని చేస్తే ఏదైనా సాధ్యమవుతుందని కాబట్టి సెక్షన్ అంతా యూనిటిగా పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆకురాతి అశోక్, అసిస్టెంట్ ఇంజనీర్ నారాయణ పాల్గొన్నారు.

## ఓవెల్‌లో విద్యార్థులకు ఒత్తిడిని ఎదుర్కొవటం పై అవగాహన సదస్సు



**నెల్లూరు, జనవరి21 ప్రభాతవార్త-విద్య :** ఒత్తిడిని జయించి నప్పుడే విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకుంటారిని ప్రముఖ సైకాలజిస్టు ఏ.నాగేశ్వరరావు పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని స్థానిక మాగుంట లేఅవుట్‌లోని ఓవెల్ జూనియర్ కళాశాలలో విద్యాసంస్థల డైరెక్టర్ ఆర్.వేణు, సీఈఓ ప్రమీల ల ఆధ్వర్యంలో విద్యార్థులు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు జీవితంలో అనుకున్న ది సాధించాలంటే మానశిక ప్రశాంతత అవసరమన్నారు. ఏకాగ్రతను పెంపొందించేందుకు లక్ష్యనిర్ణయం, ఎలా లక్ష్యాలను చేరుకోవాలనే దానిపై అవగాహన ఉండాలన్నారు. అనుకున్నది సాధించాలంటే అందరికి లక్ష్యం ఉండాలని, ఉన్న స్థానం నుండి ఉన్నత స్థానానికి చేరుకోవాలంటే పట్టుదల, ఏకాగ్రత కావాలని కోరారు. విద్యాసంస్థల డైరెక్టర్ వేణు మాట్లాడుతు ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించటం ద్వారా విద్యార్థులకు మనో భలం పెరుగుతుందన్నారు. తమ విద్యాసంస్థల్లో విద్యార్థులకు ఒత్తిడి లేని విద్యను సులభ తరంగా అందిస్తామన్నారు. చదువులు, ఆటలు, వ్యక్తిత్వ వికాశం వంటి అంశాలను బోధించటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీఈఓ ప్రమీల, జీఎం మహ దేవ్, ఈడి బాలు, ఏజిఎం గంగాధర్, సుదీర్‌బాబు, అద్యాపకులు, అదా ్యపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ కాయిన్స్ ఎక్స్‌పో పోస్టర్ ఆవిష్కరణ



**నెల్లూరు, జనవరి 21, ప్రభాతవార్త కలెక్టరేట్ :** ఈనెల 25,26 తేదీల్లో పార్ధసారధి నగర్ లోని సద్గురు సిల్వర్ వోక్స్ పాఠశాలలో నిర్వహించనున్న అంతర్జాతీయ కాయిన్స్ ఎక్స్పో 2025 గోడపత్రులను జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ ఆవిష్కరించారు. మంగళవారం సద్గురు సిల్వర్ వోక్స్ సిబియసీ పాఠశాల డైరెక్టర్స్ షణ్ముగ ఆచారి, వేంకటాద్రి నాయుడు లు జిల్లా కలెక్టర్ ను అయన కార్యాలయం మర్యాదపూర్వకంగా కాలుకున్నారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ అనంతరం కలెక్టర్ మాట్లాడుతుడు నగరంలో అంతర్జాతీయ కాయిన్స్ ఎక్స్పో ను ఉచితంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. తప్పకుండ ఈ ప్రదర్శనకు వస్తామని, జిల్లావాసులు, విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని నాలెడ్జ్ పెంచుకోవాలని సూచించారు. నిర్వాహకులు మాట్లాడుతూ విజయవాడ శ్రీధర్స్ అకాడమీ సౌజన్యంతో తమ సద్గురు సిల్వర్ వోక్స్ పాఠశాలల్లో ఈనెల 25,26 తేదిల్లో ఈ ఎక్స్పో నిర్వహించనున్నమ్మన్నారు. ఈ ఎక్స్పోకి ఎంట్రీ పూర్తిగా ఉచితం అన్నారు. ప్రపంచంలోని 25 దేశాల కరెన్సీ, ప్రపంచంలోని అతి చిన్న, పెద్ద నోట్లు, 5000 పైచిలుకు కాయిన్స్, స్టాంప్స్, పురాతన నాణేలు, వంటివి ఈ ఎక్స్పో లో ప్రత్యేక ఆకర్షనగ నిలువనున్నాయని తెలిపారు,. జిల్లాలోని పాఠశాలల, కళాశాలల నిర్వాహకులు వారి విద్యార్థులతో పాటు ఈ ఎక్స్పో ను సందర్శించాలని కోరారు. సందర్శకుల కోసం అన్నీ ఏర్పాట్లు చేశామన్నారు. మరిన్ని వివరాలకు 9182728726, 9866150354 నెంబర్లకు కాల్ చేయాలనీ వారు కోరారు. ఈ కార్యక్రమంలో అపుస్మా నాయకులు నేలనూతల శ్రీధర్, కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ ప్రదేశాల్లో వ్యర్ధాలు వేసే వారికి జరిమానా విధించండి కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, జనవరి 21, ప్రభాత వార్త:** బహిరంగ ప్రదేశాల్లో వ్యర్థాలు వేస్తూ వీధులను గార్బేజ్ పాయింట్లుగా మారుస్తున్న స్థానికులను గుర్తించి వారికి జరిమానాలు విధించాలని నగరపాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ అధికారులను ఆదేశించారు. పారిశుద్ధ్య పనులు పర్యవేక్షణలో భాగంగా స్థానిక 45, 46 డివిజన్లలో కమిషనర్ మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పొగతోట ప్రాంతంలోని అన్ని ఆసుపత్రులు, మెడికల్ షాపులు విధిగా ట్రేడ్ లైసెన్సులు పొందాలని సూచించారు. లైసెన్సులు లేకుండా వైద్య సేవలు లేదా ఇతర సేవలు అందించడం చట్టరీత్యా నేరమని, తమ దృష్టికి వస్తే ఆయా సంస్థలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. డివిజన్ పరిధిలోని చెత్తకుండీలు పాతవాటి స్థానంలో కొత్త వాటిని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అదేవిధంగా డివిజన్ వ్యాప్తంగా డ్రైను కాలువల పూడికతీత, సిల్ట్ ఎత్తివేత కార్యక్రమాలను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. పొగతోట ప్రాంతంలో ప్రణాళిక బద్ధంగా భూగర్భ డ్రైనేజీ పనులు జరిగేలా అధికారులు పర్యవేక్షించాలని కమిషనర్ సూచించారు. రైల్వే విభాగం అధికారులతో సంప్రదించి ట్రాక్ ని ఆనుకుని ఉన్న గోడకు పెయింటింగ్ పనులు చేయించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రోడ్లను ఆక్రమిస్తూ నిర్మించిన అడ్వర్టైజ్మెంట్ బోర్డులు, ఆసుపత్రుల సూచికలు, ఇతర సైన్ బోర్డులను వెంటనే తొలగించాలని కమిషనర్ ఆదేశించారు. రోడ్డు పక్కన వదిలేసిన విద్యుత్ స్తంభాలను ఆ శాఖ అధికారులతో సంప్రదించి వెంటనే తొలగించేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ సూచించారు. అనంతరం ఇందిరా భవన్ రోడ్డు లోని అన్నా క్యాంటీన్ కమిషనర్ సందర్శించి ప్రజలకు అందుతున్న ఆహార నాణ్యతను పరిశీలించారు. విజయ్ మహల్ గేట్ సమీపంలోని ప్రజా మరుగుదొడ్ల నిర్వహణను కమిషనర్ తనిఖీ చేసి ఇంజనీరింగ్ అధికారులకు తగు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ వేలూరు మహేష్, నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చైతన్య, ఇంజనీరింగ్ విభాగం అధికారులు, రెవిన్యూ ఆఫీసర్ ఇనాయతుల్లా, టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## కరెంటు షాక్ తో ఇద్దరు గిరిజనులు మృతి





**దగదర్తి ప్రభాతవార్త జనవరి 21 దగదర్తి** మండల ప్రాంతమైన తడకలూరు గ్రామంలో కరెంటు షాక్ తో పొట్లూరి పోలయ్య మాణికుల శ్రీనివాసులు చల్లా యానాదులు కులానికి చెందిన వ్యక్తులు మృతి చెందారు గ్రామస్తులు చెప్పిన వివరాల మేరకు మనోహర్ అనే వ్యక్తి ఆటోలో వెళుతుండగా ఆటో బురదలో ఒక పక్కకి వాలటంతో ఆటోని ముందుకు నెట్టే దానికి శ్రీనివాసులు పోలయ్య వెళ్ళినారు అక్కడ ఉన్న ఎల్టి లైన్ కు సంబంధించిన వైరు ఒకటి డామేజ్ అయి ఉంది ఆటో కి ఆనుకొని ఉండటంతో వారు చూసుకోక ఆటోని ముట్టుకోవడంతో అక్కడికక్కడే ఇద్దరు మృతి చెందినవారు ఏఈ దస్తగిరి ఎస్సై జంపన్ కుమార్ పరిసరాలను పరిశీలించారు

## దంపూరులో పశు వైద్య శిబిరం

**విడవలూరు, జనవరి 21, ప్రభాతవార్త :** రైతులు, పాడిపశువులు, గొర్రెలు పై అవగాహన ఉండాలని అందుకోసం ప్రభుత్వం నుండి అవసరమైన మందులు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని పశువైద్య డాక్టర్ లావణ్య పేర్కొన్నారు. దంపూర్ గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించి రైతులతో మాట్లాడాతూ ప్రతి రైతు పాడి పశువుల పై తగిన జాగ్రత్తలు తీసుకోవాలి తదుపరి అదిగా రాబడులు రావడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నీటి సంఘ చైర్మన్ దూది విజయ రాఘవన్, టిడిపి నాయకులు చేవూరు రాంప్రసాద్, స్థానిక సర్పంచ్ సురేందర్ రెడ్డి, ఎంపీటీసీ భాను ప్రకాష్, సిబ్బంది ప్రసాద్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.




## ప్రసన్నను అభినందించిన అత్తిపల్లి



**కోవూరు జనవరి 21 ప్రభాతవార్త :** మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు. కోవూరు నియోజక వర్గంలో. పార్టీని మరింత బలోపేతం చేసేందుకు గాను. పలు మండలాల్లో నూతన మండల కన్వీనర్లు వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మాజీ మంత్రి నల్ల రెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయనను మంగళవారం సాయంత్రం కోవూరు మండల పార్టీ వైసిపి నూతన కన్వీనర్గా నియమితులైన అత్తిపల్లి అనప రెడ్డి పూల బొకేతో ప్రస న్న కుమార్ రెడ్డిని నియోజకవర్గ యువత విభాగం కమిటీ అధ్యక్షుడు రంజిత్ కుమార్ రెడ్డిని కలసి ప్రత్యే కంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైసీపీ పార్టీ ప్రధాన కార్యదర్శి నిరంజన్ బాబు రెడ్డి జడ్పీ టిసి సభ్యురాలు శ్రీలత పెద్ద సంఖ్యలో నేతలు ఉన్నారు .

## ఇళ్ల నిర్మాణంలో గిరిజనులకే పెద్ద పీట

**- విధి నిర్వహణలో నిర్లక్ష్యాన్ని సహించబోం..**
**సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి**



**ముత్తుకూరు, జనవరి 21, ప్రభాతవార్త :** సర్వేపల్లి నియోజకవర్గంలోని గిరిజనులకే ఇళ్ల నిర్మాణానికి పెద్ద పీట వేస్తామని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని సచివాలయ ఉద్యోగులతో ఫిషరీ కాలేజీ ఆడిటోరియంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందేందుకు కనీస అవసరమైన ఆధార్ కార్డులు లేని స్థితిలో గిరిజనులు ఉండటం బాధాకరమన్నారు. ఒక్కో సచివాలయంలో 11 మంది ఉద్యోగులు విధులు నిర్వర్తిస్తున్నారని, కనీసం పేదల అవసరాలు తెలుసుకోలేరా అర్హత ఉన్నప్పటికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందలేకపోతున్న వారిని గుర్తించలేరా అని ప్రశ్నించారు. సమాజంలో అత్యంత అమాయకులు, నిరక్షరాస్యులు అయిన గిరిజనులతో పాటు దళితులు, పేదలందరిపై సచివాలయ ఉద్యోగులు ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. ఈ విషయమై తహసీల్దార్లు, ఎంపీడీఓలకు ఇప్పటికే స్పష్టమైన సూచనలు చేశామని, పేదలకు ఇళ్ల స్థలాల మంజూరుకు కూడా కృషి చేస్తున్నామని చెప్పారు. జగనన్న కాలనీల పేరుతో గత ప్రభుత్వ హయాంలో అనేక అక్రమాలు జరిగాయని, పేదలకు నామమాత్రంగా కొన్ని ప్లాట్లు పంపిణీ చేసి ఎక్కువ శాతం వైసీపీ నేతల గుప్పెట్లో పెట్టుకున్నారు. పేదల ఇళ్ల నిర్మాణం కూడా అత్యంత నాసిరకంగా జరిగిందని అన్నారు. కాలనీల్లో స్థలాలు, పేదల ఇళ్ల నిర్మాణం అంశాలపైనా ప్రక్షాళన చేపట్టామన్నారు. ఇకపై పేదలకు 18 అంకణాల ఇళ్ల స్థలాలు ఇవ్వాలని మా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. అనర్హుల గుప్పెట్లో ఉన్న స్థలాలను స్వాధీనం చేసుకుని న్యాయంగా, రాజకీయాలకు అతీతంగా పేదలకు పంపిణీ చేస్తామన్నారు. ఇళ్ల నిర్మాణంలో మొదటి ప్రాధాన్యతను గిరిజనులకే ఇస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నాగమణి, డిప్యూటీ తాసిల్దార్ ప్రదీప్, వివిధ అధికారులు, సచివాలయల, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కురుగొండ్ల చే సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణి



**రాపూరు జనవరి 21 ప్రభాతవార్త :** మండలంలోని సిద్దవరం గ్రామానికి చెందిన మానస అనే బాధితురాలికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును సోమవారం వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ అందజేశారు. బాధితురాలికి ఆరోగ్యం సరిగా లేకపోవడంతో ఆమె చెన్నైకి వెళ్ళి ప్రవేటు వైద్యశాలలో చికిత్స పొందారు నిరుపేదలైన వీరు తమకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం అందించాలని పెంచలకోన దేవస్థానం మాజీ చైర్మన్ చెన్ను తిరిపాల్‌రెడ్డిని కోరారు. దీంతో ఆయన విషయాన్ని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ దృష్టికి తీసుకొని వెళ్లి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 1 లక్షా 48 వేల రూపాయాలు నిధులు మంజూరు చేయించారు. ఈ మేరకు బాధితురాలి భర్త పవన్‌కుమార్‌రెడ్డికి ఎమ్మెల్యే రామకృష్ణ చెక్కును అందజేశారు. ఈకార్యక్రమంలో రాపూరు మండల టిడిపి అధ్యక్షులు దందోలు వెంకటేశ్వర్లురెడ్డి, మండల నాయకులు మోరంరెడ్డి మధుసూదన్‌రెడ్డి తదితరులున్నారు.

## ప్రజాధనం దుర్వినియోగం చేస్తున్న చంద్రబాబు : మాజీ మంత్రి కాకాణి

**- స్వతంత్రంగా గెలవలేకే ప్రతిసారి పొత్తు - హామీలు నెరవేర్చలేక డైవర్షన్ పాలిటిక్స్**



**నెల్లూరు రూరల్, జనవరి 21, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు నారా లోకేష్ పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తిన కాకాని గోవర్ధన్ రెడ్డి నెల్లూరు వైఎస్ఆర్సిపి జిల్లా పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రి దావోస్‌కు వెళ్లి ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తూ తమ డబ్బాలు కట్టుకుంటున్నారు. రాష్ట్ర ప్రయోజ నాలకు చంద్రబాబు తూట్లు పొడుస్తున్నారు తన అబద్దాలను మానుకోకుండా చెత్త రాజకీయాలు చేస్తు న్నారు చెప్పారు. సార్వత్రిక ఎన్నికల సమయంలో చంద్రబాబు ప్రజలకు ఇచ్చిన హామీలను అడుగు తారని భయంతోనే డైవర్షన్ పాలిటిక్స్‌ను చేస్తున్నార న్నారు. చంద్రబాబు పరిస్థితి ఆ విధంగా ఉంటే మరోవైపు లోకేష్ తన తండ్రిని పొగుడుతూ డబ్బా కొడుతున్నారని విమర్శించారు కోట్లాది ప్రజాధనాన్ని విదేశీ పర్యటన పేరుతో చంద్రబాబు దుర్వినియోగం అవుతున్నాయని చెప్పారు. 2004 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలిచి ఉంటే రాష్ట్రం అదోగతి పాలయ్యేదనీ విమర్శించారు. ఎన్నికల్లో ముఖ్యమం త్రిగా వైయస్ రాజశేఖర్ రెడ్డి ఘన విజయం సాధించబట్టే రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలను వైయస్సార్ ప్రవేశపెట్టారన్నారు. ఎన్నికల్లో దివంగత గత వైయస్సార్ గెలవబట్టే ఆరోగ్యశ్రీ, 108, ఉచిత విద్య, రైతుకు ప్రోత్స హకాలు, ఫీజు రీయింబ ర్స్మెంట్ తదితర పథకాలు ప్రజలకు అందాయ న్నా రు. చంద్రబాబు హాయంలో శంషాబాద్ విమా నాశ్రయానికి కనీసం భూసేకరణ కూడా చేయలేక పోయారని విమర్శించారు. 2004 లో వైయస్సార్ గెలవకపోతే పేద ప్రజలకు రైతులకు అనేక సంక్షేమ పథకాలు అందాయన్నారు. ఏ రోజు కూడా చంద్ర బాబు సార్వత్రిక ఎన్నికలను ధైర్యంగా ఎదుర్కోలేదని విమర్శించారు. 1995లో చంద్రబాబు దివంగత ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచి ముఖ్యమంత్రి అయ్యాడన్నారు. 1999 ఎన్నికల్లో బిజెపితో పొత్తు పెట్టుకుని బిజెపితో పొత్తు పెట్టుకుని వాజ్ పాయ్ హవాతో గెలుపొందాదన్నారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో అధికారమే పరమావధిగా ప్రధాని నరేంద్ర మోడీ పైన విపరీతంగా విమర్శలు చేసి, ఇటీవల తిరిగి ఆయనను బతిమిలాడుకొని పొత్తు కుదుర్చుకు న్నారన్నారు. పొత్తుల కోసం వెంప ర్లాడుతూ ఏ రోజు కూడా తన సొంత బలం మీద చంద్రబాబు ఎన్నికల్లో గెలవలేదని విమర్శించారు. వాపును చూసి తెలుగుదేశం పార్టీ నేతలు బలుపుని భ్రమ పడుతున్నారని ఇవి నీటి బుడగలుగా పేలిన ప్పుడు వారి సొంత బలం తేలుతుందని వేంగంగా వ్యాఖ్యానించారు గత వైసిపి హయంలో అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విదేశీ పర్యటన చేసి అనేక పెట్టుబడులను తీసుకు వచ్చారన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు పెట్టుబడులను తీసుకురావడంలో వైఫల్యం చెందుతూ ప్రచారాన్ని మాత్రం కొండంతగా చేస్తున్నారని విమర్శించారు గతంలో నారా లోకేష్ రెడ్ బుక్ రాస్తున్నారని భయపెట్టేవారని ప్రస్తుతం ప్రజలు ప్రజా బుక్ రాస్తున్నారన్నారు? ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరిస్తే ప్రజలే తగిన గుణపాఠం నేర్పుతారని తెలుగుదేశం పార్టీ నాయకులు శాశ్వతంగా సమాధి కావడం ఖాయమన్నారు.